విద్యార్థి మరణం ఎంతో బాధాకరం

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

రాజశేఖర్‌రెడ్డి మృతదేహంవద్ద నివాళులర్పిస్తున్న చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్,ఆగస్టు 18 : మక్తల్ మున్సిపాలిటీలోని రెండోవార్డు దండు గ్రామానికి చెందిన విద్యార్థి రాజశేఖర్‌రెడ్డి మరణం ఎంతో బాధను కలిగించిందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఏడాది కిందట రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజశేఖర్‌రెడ్డి కోమలోకి వెళ్లాడు. చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడవడంతో విషయం తెలుసుకున్న చిట్టెం సోమవారం ఉదయం గ్రామానికి వెళ్లి రాజశేఖర్‌రెడ్డి భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారివెంట మాజీ ఎంపీటీసీ రవిశంకర్‌రెడ్డి తోపాటు తదితరులు ఉన్నారు

కోయిల్‌సాగర్‌లో 19.8ఫీట్లకు నీటిమట్టం

నిండుకుండలా కనిపిస్తున్న కోయిల్‌సాగర్

దేవరకద్ర, ఆగస్టు 18: జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్ ప్రాజెక్టులోకి జూరాల నుంచి కృష్ణాజలాలు వస్తుండడంతో ఆదివారం సాయంత్రం నాటికి నీటిమట్టం 19.8 ఫీట్లకు చేరింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ 32.5 ఫీట్లు ఉన్నది. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టులో రోజురోజుకు నీటిమట్టం పెరుగుతుండడంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ద్వారా నీటి సరఫరా కొనసాగుతున్నది. ఎడమ కాల్వ ద్వారా మండలంలోని కోయిల్‌సాగర్, నాగన్నపల్లి, చిన్న రాజమూర్, పెద్దరాజమూర్, నాగరం, బస్వాపూర్, నార్లోనికుంట, బల్సుపల్లి, గూరకొండ, పెద్దగోప్లాపూర్ తదితర గ్రామాల రైతులు వరిసాగు చేస్తున్నారు. కుడికాల్వ కింద చిన్నచింతకుంట, మరికల్, ధన్వాడ మండలాల్లోని ఆయా గ్రామాల ఆయకట్టు రైతులు కూడా వరిసాగు చేసుకుంటున్నారు.

మౌనేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

పూజల్లో పాల్గొన్న భక్తులు

నారాయణపేట, ఆగస్టు 18: పట్టణంలోని మోనప్ప కాలనీ మౌనేశ్వరస్వామి ఆలయంలో విశ్వకర్మ కులస్తులు ఆదివారం మౌనేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి విగ్రహానికి జ ల, ఫల, పుష్ప, పంచామృతాభిషేకాలు, యజ్ఞం, తీర్థ ప్రసాద వితరణ చేశారు. అంతకుముందు పట్టణంలోని ఎక్సై జ్ కార్యాలయం నుంచి మోనప్ప కాలనీ స్వామివారి ఆలయం వరకు ఉ త్సవమూర్తి విగ్రహాన్ని బ్యాండు మేళాలతో ఊరేగించారు. పంచలోహ విగ్రహదాత పటేల్ పుష్ప లతను శాలువాతో సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

వేధింపులకు గురైతే ఫిర్యాదు చేయాలి

నారాయణపేట, ఆగస్టు 18: మహిళలు, విద్యార్థినులు పనిచేసే ప్రదేశాలు, విద్యాసంస్థలు, రద్దీ ప్రదేశాల్లో వేధింపులకు గురైతే షీ టీమ్‌కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న వివిధ రకాల వేధింపుల నుంచి రక్షణ కోసం షీటీమ్ బృందాలు పని చేస్తున్నాయన్నారు. నేరుగా షీ టీమ్ బృందాలను కలిసి ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేదని 8712670398, డయల్100 ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. షీ టీమ్స్ ప్రతిరోజు త మ పరిధిలో నిరంతరం నిఘా ఏర్పాటు చే స్తుంటాయని తెలిపారు.

ఆర్టీసీబస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం..

ఊట్కూర్, ఆగస్టు 18 : నారాయణపేట డిపో నుంచి మక్తల్ పట్టణానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు తృటిలో ప్రమాదం తప్పిన ఘటన ఆదివారం సాయంత్రం చెక్‌పోస్టు సమీపంలో చోటుచేసుకున్నది. టీఎస్ 31 జెడ్0054 నెంబరు బస్సు పేట డిపోనుంచి మక్తల్‌కు బయలు దేరింది. ఊట్కూర్ బస్టాండ్‌నుంచి చెక్‌పోస్టు మలుపు వద్దకు చేరుకోగా అకస్మాత్తుగా బేరింగ్‌రాడ్ బస్సునుంచి వేరుపడింది. మలుపువద్ద బస్సు నెమ్మదిగా వెళ్తుండటంతో ప్రయాణికులకు పెద్ద ప్రమాదం తప్పింది. బస్సు మొరాయించడంతో ప్రయాణికులను వేరొక బస్సులో ఎక్కించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

మక్తల్ ఆగస్టు 18 : వైద్యవిద్యార్థినిపై హత్యాచారం ఘటనపై దుండగులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని జిల్లా పీఆర్‌టీయూ గౌరవ అధ్యక్షుడు తిరుపతి అన్నారు. సోమవారం ఆయన నివాస గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల గౌరవ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకటేశ్, సభ్యులు అశోక్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు

బడుగుల ఐక్యతకు పోరాడిన గొప్పవ్యక్తి

- నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్
- సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు
- నివాళులర్పించిన అధికారులు, కుల సంఘాల నాయకులు

నారాయణపేట టౌన్, ఆగస్టు 18: పేద, బడుగు బలహీన వర్గాల సమానత్వం, ఐక్యత కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. ఆదివారం సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. మాట్లాడుతూ బడుగులను ఐక్యం చేసి ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటను జయించిన సర్వాయి పాపన్న నేటితరానికి ఆదర్శప్రాయుడన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, డీపీఆర్‌వో రషీద్, రఘురామయ్యగౌడ్, శ్యాంసుందర్ గౌడ్, వెంకటేశ్‌గౌడ్, బాలరాజుగౌడ్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఆగస్టు 18: మొగలులు, గోల్కొండ నవాబులను ఎదురించి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరవేసిన సాహసవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పాపన్న జయంతిని జిల్లాకేంద్రంలోని పద్మావతికాలనీ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ పేదలకు చేసిన సేవలను కొనియాడారు. కలెక్టర్ విజయేందిరబోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర, చంద్రకుమార్ గౌడ్, సిరాజ్‌ఖాద్రీ పాపన్న విగ్రహానికి నివాళులర్పించారు.

మక్తల్‌లో..

మక్తల్ ఆగస్టు 18 : గౌడ జనహక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను ఆదివారం మక్తల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, ఆగస్టు 18 : ఉద్యమస్ఫూర్తితో గౌడ కుల స్థులు ముందుకు సాగాలని గీతాసెల్ నాయకులు శంకర్ గౌడ్, కృష్ణయ్యగౌడ్, జగదీష్‌గౌడ్ అన్నారు. పాపన్నగౌడ్ జయంతిని స్థానిక మెయిన్‌బజార్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నర్సింహరాజ్‌గౌడ్, నవీన్‌గౌడ్, నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.

జడ్చర్ల మండలంలో..

జడ్చర్ల, ఆగస్టు 18: పాపన్నగౌడ్ జయంతిని ఆదివారం జడ్చర్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిగ్నల్‌గడ్డ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీసేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య, బీజేపీ జిల్లాఅధికార ప్రతినిధి బాలవర్ధన్‌గౌడ్, సీపీఎం నాయకులు గోపాల్, కురుమూర్తి, సత్యయ్య, కౌన్సిలర్లు ఉన్నారు.

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, ఆగస్టు 18: మండల కేంద్రంతోపాటు కొల్లూరు, కాకర్లపహాడ్‌లో ఆదివారం పాపన్న జయంతిని ఆయా గ్రామాల్లో గౌడసంఘం, నాయకులు పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, మండలాధ్యక్షుడు గోపాల్‌గౌడ్, కృష్ణ, దశరథం, గోపాల్ పాల్గొన్నారు.

హన్వాడ మండలంలో..

హన్వాడ, ఆగస్టు 18: పాపన్నగౌడ్ జయంతిని హన్వాడ, పెద్దదర్‌పల్లిలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కృష్ణయ్యగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, మాధవులుగౌడ్ పాల్గొన్నారు.

మహ్మదాబాద్ మండలంలో..

మహ్మదాబాద్, ఆగస్టు 18: మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

గండీడ్ మండలంలో..

మండలంలోని వెన్నాచేడ్‌లో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి హాజరై పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గండీడ్, పెద్దవార్వల్, చిన్నవార్వల్ తదితర గ్రామాల్లో పాపన్నగౌడ్ చిత్రపటానికి గౌడకులస్తులు పూలమాల వేసి నివాళులర్పించారు.

ముసాపేట మండలంలో..

మూసాపేట, ఆగస్టు 18: మండలంలోని పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో మాజీజెడ్పీటీసీలు ఇంద్రయ్యసాగర్, రామన్‌గౌడ్, మాజీఎంపీపీ కృష్ణయ్య పాల్గొన్నారు.

ఆదర్శంగా తీసుకోవాలి

భూత్పూర్, ఆగస్టు 18: పాపన్నగౌడ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్ పేర్కొన్నారు. చౌరస్తాలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, నారాయణగౌడ్, చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

బహుజన విప్లవ వీరుడు పాపన్నగౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 18: పాపన్నగౌడ్ జయంతిని బీసీ సమాజ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గ్రీన్ బెల్ట్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌సాగర్ ,కుమ్మరి సంఘం అధ్యక్షుడు బుగ్గన్న, జాండ్రసంఘం అధ్యక్షుడు మహేందర్, పద్మశాలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

పాలమూరులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, చైర్మన్, తదితరులు

పేట కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్



మక్తల్‌లో పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీహరి



పాలమూరులో బీసీ సమాజ్ నాయకులు

చట్టసభలో కుమ్మరులకు అవకాశం కల్పించాలి

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 18: చట్టసభలో కుమ్మరి కులస్తులకు అవకాశం కల్పించాలని కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నపటికీ కుమ్మరులకు ఎక్కడా అవకాశం కల్పించడం లేదని ఆరోపించారు. అలాగే జిల్లా కేం ద్రంలో కుమ్మరిసంఘం కమ్యూనిటీ భవనానికి స్థలం, ని ధులు మంజూరుచేయాలని జిల్లాఅధ్యక్షుడు బుగ్గన్న కోరారు.

కరాటే విద్యార్థికి సన్మానం

జడ్చర్ల, ఆగస్టు 18: మండలంలోని కోడ్గల్‌కు చెందిన కృ ష్ణ ఇటీవల గచ్చిబౌలిలో నిర్వహించిన ఇంటర్‌నేషనల్ కరాటే పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించాడు. కరాటేలో మెడల్ సాధించిన కృష్ణను ఆదివారం ఎంబీచర్చి, కొండేడు సంఘం పెద్దలు సన్మానించారు. కార్యక్రమంలో రెవరెండ్ స్టీవెన్‌రాజ్, జంగయ్య, శాంతయ్య ఉన్నారు.

బీఎడ్ పరీక్షలు వాయిదా

నారాయణపేట, ఆగస్టు 18: రాఖీ పండుగ పురస్కరించుకొని సోమవారం నిర్వహించాల్సిన బీఎడ్ సెమిస్టర్ రెండు, మూడోబ్యాక్‌లాగ్ పరీక్షలను వాయిదా వేసినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మెర్సీవసంత ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 21న మూడోసెమిస్టర్ పరీక్షలు, 23న రెండోసెమిస్టర్ నిర్వహించనున్నామన్నారు.

కార్యకర్త కుటుంబానికి అండగా..

మూసాపేట(అడ్డాకుల), ఆగస్టు 18: శాఖాపూర్‌కు చెందిన బీఆర్ఎస్‌నాయకుడు మధుసూదన్‌గౌడ్ తల్లి చంద్రకళ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నది. విషయం తెలిసి అడ్డాకుల మాజీ జెడ్పీటీసీ నల్ల మద్ది రాజశేఖర్‌రెడ్డి ఆదివారం బాధితుల ఇంటికి వెళ్లి బాధి తురాలిని పరామర్శించారు. వైద్య ఖర్చుల కోసం పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగానిలిచారు. వారివెంట మాజీసర్పంచ్ జయన్నగౌడ్, ఖాజాగోరి ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

జడ్చర్ల, ఆగస్టు 18: జడ్చర్ల మండలంతోపాటు మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారుకు ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. జడ్చర్లలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు మీన్హాజోద్దిన్ ఆధ్వర్యంలో 50మందికి చెక్కులు అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అశోక్‌యాదవ్, ఖాజాఅలీ మొద్దిన్, ఖయ్యూం, ఎండీ హర్షద్, పవన్, వ్యాస్ ఉన్నారు.

ట్రాఫిక్‌ను నియంత్రించాలి

భూత్పూర్, ఆగస్టు 18: చౌరస్తాలో ట్రాఫిక్‌ను నియంత్రించాలని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఎస్సై చంద్రశేఖర్‌ను కలిసి చౌరస్తాలో ప్రత్యేకంగా ఆదివారం రోజు ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందని, దుకాణాలను రోడ్లపై లేకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాహనదారులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలిపారు. ఇందుకు ఎస్సై అనుకూలంగా స్పందించారు.

కాల్వల పరిశీలన

మూసాపేట(అడ్డాకుల), ఆగస్టు 18: కల్వకుర్తి ఎత్తిపోథతల పథకం ద్వారా అడ్డాకుల మండలానికి సాగునీరు తీసుకురావడానికి ఆదివారం జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ కందూరు నాగిరెడ్డి గొలుసుకట్టు కాల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే జీఎంఆర్ సూచన మేరకు కాల్వలను రైతులతోపాటు కలిసి పరిశీలించినట్లు, ఘనపూర్ మండలంలోని కాల్వలు, అడ్డాకుల మండలంలోని కాల్వలను పరిశీలించినట్లు తెలిపారు. కాల్వలకు అక్కడక్కడా చిన్నచిన్న పనులు చేస్తే కేఎల్ఐ నీరు సాఫీగా వచ్చి చెరువులకు చేరుతాయని తెలిపారు. అతనితో పాటు స్థానిక రైతులు ఉన్నారు.

కిటకిటలాడిన రాఖీ దుకాణాలు

మహ్మదాబాద్, ఆగస్టు 18: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని మండలంలో రాఖీ దుకాణాలు ఆదివారం మహిళలతో కిటకిటలాడాయి. మహిళలు తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు ఒకరోజు ముందుగానే రాఖీలు కొనుగోలు చేశారు. రకరకాల రాఖీలతో దుణాకాలు కళకలాడాయి. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బట్టలు, స్వీట్లు కొనుగోలు చేస్తుండడంతో పలుదుకాణాలు మహిళలు సందడిగా మారాయి.

మహ్మదాబాద్‌లో రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు

భక్తిశ్రద్ధలతో చౌడమ్మ బోనాలు

బోనాలు సమర్పించేదుకు ఊరేగింపుగా వస్తున్న యాదవమహిళలు

జడ్చర్ల, ఆగస్టు 18: జడ్చర్లలోని ఇందిరానగర్ కాలనీ చౌడమ్మదేవత బోనాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. మున్సిపాలిటీలోని కావేరమ్మపేట శ్రీకృష్ణయాదవ సంఘం ఆధ్వర్యంలో బోనాలకు సంబంధించిన కుండతో పాటు పూజాసామగ్రిని గంపల్లో తీసుకొని ఊరేగింపుగా ఇందిరానగర్ వద్ద చౌడమ్మ ఆలయానికి చేరుకున్నారు. బోనాలను తయారు చేసి అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి సమర్పించి నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకొన్నారు. చౌడమ్మ బోనాలలో కావేరమ్మపేట యాదవుల తోపాటు చుట్టుపక్కల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

చౌడమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

కావేరమ్మపేట యాదవులు చేసిన చౌడమ్మదేవత బోనాల ఉత్సవాల్లో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డిని యాదవులు శాలువా, పూలమాలతో సన్మానించారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సన్మానం పొందిన గురువులతో పూర్వ విద్యార్థులు

నారాయణపేట రూరల్, ఆగస్టు 18: జిల్లా కేంద్రంలోని హంసవాహినీ ఉన్నత పాఠశాల 2009-10 బ్యాచ్‌కు చెందిన విద్యార్థుల బృందం ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు శాలువాతో సన్మానించారు.

విహారయాత్రలో విషాదం

- తమిళనాడు రోడ్డుప్రమాదంలో మక్తల్ వాసి మృతి

మక్తల్, ఆగస్టు 18 : విహారయాత్రకు వెళ్లిన మక్తల్ విద్యార్థులు తమిళనాడులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకోవడంతో మక్తల్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. మక్తల్ బీఆర్ఎస్ నాయకుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు గౌడ్ కుమారులు అమృత గౌడ్, అభిగౌడ్‌లతోపాటు వారి స్నేహితులు రమేశ్‌గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డిలు కేరళ విహారయాత్రకు వెళ్లారు. సందర్భంలో ఆదివారం మధ్యాహ్నం తమిళనాడులోని దిండిగల్ జిల్లా నాగపట్నం టీఎస్ 07కేహెచ్ 7552 నెంబర్ గల ఎర్టిగా వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ఘటనలో కారులో ఉన్నఅమృత్‌గౌడ్ (26) మృతి చెందారు. మరొకరికి చిన్నపాటి గాయాలయ్యాయి. యాత్రకు వెళ్లిన నలుగురు స్నేహితులు అమృతగౌడ్ మృతి చెందిన విషయాన్ని మక్తల్‌కు సమాచారం అందించడంతో తల్లిదండ్రుల రోదనలు పలుపురిని కంటతడి పెట్టించాయి. విహారయాత్రకు వెళ్లిన నలుగురిలో ఒకరుమృతి చెందడంతో తోటి స్నేహితులు మిత్రుడిని కోల్పోయామని బోరునా విలపించారు. ఇంటికొచ్చిన కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రుల అరణ్యరోదనతో కుటుంబసభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది

తమిళనాడులో ప్రమాదానికి కారణమైన కారు

కొనసాగుతున్న అఖండ దీపారాధన

దేవరకద్ర, ఆగస్టు 18: మండల కేంద్రంలోని ఈశ్వర వీరప్పయ్య ఆలమంలో శ్రావణమాసం పురస్కరించుకొని శివాలయం, వీరప్పస్వామి ఆలయాల్లో అఖండ దీపారాధన కార్యక్రమాలను 14రోజులుగా కొనసాగుతున్నట్లు దేవస్థాన సిబ్బంది తెలిపారు.

వార్షికోత్సవ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

నవాబ్‌పేట, ఆగస్టు 18: మండలంలోని కాకర్జాలతండా శివారులో ఈనెల 24న నిర్వహించతలపెట్టిన పెరుమాళ్ల హనుమాన్ ఆలయ వార్షికోత్సవ వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆదివారం ఉత్సవ కమిటీ సభ్యులు, తండావాసుల సమక్షంలో ఆవిష్కరించారు. ఏటా శ్రావణమాసంలో నిర్వహించే ఉత్సవాలను ఈ ఏడాది కూడా వైభవంగా నిర్వహించాలని కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు సంతోష్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, ధర్మానాయక్ పాల్గొన్నారు.

బంగారుమైసమ్మ ఆలయ కమిటీ ఎన్నిక

జడ్చర్ల, ఆగస్టు 18: మున్సిపాలిటీలోని కావేరమ్మపేట శివారులో జాతీయ రహదారిపై వెలిసిన బంగారు మైసమ్మ దేవత బోనాల ఉత్సవ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మిద్దినాగరాజు, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా బుక్కశివకుమార్, సహాయ కార్యదర్శిగా చిక్క చంద్రశేఖర్, కోశాధికారిగా విజయకుమార్, సహాయ కోశాధికారిగా శ్రీశైలం, సభ్యులను ఎన్నుకున్నారు. ఈనెల 25న బోనాలు నిర్వహిస్తామన్నారు.

కమిషనర్ వైఖరి మార్చుకోవాలి

జడ్చర్ల, ఆగస్టు 18: మున్సిపల్ కార్మికులపై మున్సిపల్ కమిషనర్ తన వైఖరి మార్చుకోకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు కిల్లె గోపాల్, ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి చేపట్టిన పోరాటానికి ప్రజాసంఘాలు మద్దతు పలికాయి. ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర నాయకుడు కిల్లెగోపాల్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రనర్సింహులు, బీసీసేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య, తదితర సంఘాల నాయకులు హాజరై మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలపై చర్చించేందుకు యూనియన్ నాయకులు రావొద్దని, కార్మికులే తనతో మాట్లాడాలని, చర్చలు జరపాలని అంటున్నాడంటే ఆయన అక్రమాలకు పాల్పడుతున్నాడని, కార్మికులను బెరింపులకు పాల్పడుతున్నాడనేది స్పష్టంగా తెలుస్తుందన్నారు. కార్మికులపై వేదింపులకు పాల్పడుతున్న వ్యక్తి ఇష్టానుసారంగా వ్యవహరించడాన్ని, మహిళలను దుర్భాషలాడడం, అసభ్యంగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కమిషనర్ రాజయ్య వైఖరి మార్చుకొని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే కమిషనర్‌ను కలెక్టర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు సత్తయ్య, జగన్, కృష్ణయ్య ఉన్నారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఊట్కూర్, ఆగస్టు 18 : ఇద్దరు ప్రాణస్నేహితులు గంటల వ్యవధిలో.. వేర్వేరు ఘటనల్లో గాయపడిన సంఘటన ఆదివారం ఊట్కూర్ మండలకేంద్రంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలాఉన్నాయి. మండల కేంద్రంలోని ఎల్బీనగర్ వీధికి చెందిన రాంచందర్ గృహప్రవేశం కోసం సామగ్రి కొనుగోలు చేసేందుకు నారాయణపేటకు వెళ్లాడు. ఆటోలో స్వగ్రామానికి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు గ్రామశివారులో ఆటోలో నుంచి జారిపడి తలకు బలమైనగాయాలు తగిలి అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. చికిత్సకోసం స్థానికులు హుటాహుటిన జిల్లా దవాఖాకు తరలించారు. విషయం తెలుసుకున్న రాంచందర్ స్నేహితుడు నవీన్ పరామర్శించేందుకు బైక్‌పై దవాఖానాకు వెళ్తుండగా తిప్రాస్‌పల్లి శివారులో బైక్‌అదుపు తప్పి పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కాగా, ఇద్దరు స్నేహితులను వైద్యుల సలహామేరకు మెరుగైన చికిత్స కోసం పేట దవాఖానా నుంచి మహబూబ్‌నగర్‌కు తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FARM PLOTS SALE
★బాలానగర్ జడ్చర్ల బెంగుళూరు హైవేకి
గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ఫ్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో, స్పాట్ రిజి|| 7780483434.
NT-332573

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

CHANGE OF NAME
★I, JAMBULA CHANDRAKALAVATHAMMA, R/o H.No. 1-3-100/9/51, BHEEM NAGAR, GADWAL, JOGULAMBA GADWAL, TS-509125